# “ఆయన బయలుదేరగా” (2)

## చదువుటకు నియమించినవి #32

VII. ప్రభువు పరిచర్యలో చివరి వారం (కొనసాగింది).

E. మంగళవారం: “ప్రశ్నల మహా దినం” (కొనసాగింది).

7. యెరూషలేము నాశనమును గూర్చియు రెండవ రాకడను గూర్చియు అపొస్తలులతో చర్చ (కొనసాగింది).

బి. యెరూషలేము నాశనమును గూర్చిన ఉపదేశము (కొనసాగింది).

2. యెరూషలేము నాశనానికి సంబంధించిన సంఘటనలు (మత్తయి 24:15–35; మార్కు 13:14–31; లూకా 21:20–36).

సి. రెండవ రాకడను గూర్చిన ఉపదేశం.

1. సాధారణమైన ఉపదేశం.

ఎ. రెండవ రాకడ చెప్పకుండ వచ్చేది (మత్తయి 24:36–41; మార్కు 13:32).

బి. సిద్ధంగా ఉండడం అవసరం (మత్తయి 24:42–51; మార్కు 13:33–37).

### పరిచయం

గత పాఠంలో మత్తయి 24, దానికి సంబంధించిన మార్కు, లూకాలలోని భాగాలను చదువనారంభించాం. మత్తయి 24:4–14లో యుద్ధములు ప్రకృతి వైపరీత్యాలు, హింసలు వగైరాలను మనం గుర్తించాం. ప్రభువు రాకడను గూర్చి మాట్లాడడానికి యివి కొందరికి ఇష్టమైన భాగాలు. లోకంలో ఏ విపత్తునైనా చూచినప్పుడు, యిది “రెండవ రాకడకు సూచనయైయుందని!” వారు అంటూ ఉంటారు. ఇలా జోస్యం చెప్పేవారు రెండు వాస్తవాలను నిర్లక్ష్యం చేస్తున్నారు:

(1) ఈలాటి సూచనలు యుగాంతానికి సంబంధించినవి కావు. “గుర్తులు – కానివి.” (నేను వీటిని గత పాఠంలో సూచించాను) అలాటివి ఎల్లవేళలా జరుగుతునే ఉన్నాయి. అవి మొదటి, రెండు, మూడు శతాబ్దాల నుండి నేటివరకు సంభవిస్తూనే ఉన్నాయి. లోక నాశనం సమీపమైయుందనడానికి అవి సూచనలు కానేరవు.

(2) ఈ అధ్యాయపు తొలి భాగంలోని చర్చనీయాంశం యెరూషలేము నాశనమే గాని, రెండవ రాకడ కాదు.[1] మత్తయి 24:4–15ను రెండవ రాకడను వర్తింపజేసేవారు దాని సందర్భాన్ని అలక్ష్యం చేస్తున్నారు.

ఈ పాఠంలో, యెరూషలేము నాశనానికి సంబంధించి సూచనలను గమనించాలని

ప్రభువు తన శిష్యులను కోరారు. ఈ పాఠంలో ఆ "సూచన"ను చదువుతాం. నాశనము యొక్క ప్రవచన వర్ణనను కూడా చర్చించుదాం. చివరిగా, రెండవ రాకడను గూర్చి తన శిష్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబులు ఆరంభ భాగాన్ని కూడా మనం ఆలోచించుదాం.

## యెరూషలేము నాశనము

## (మత్తయి 24:15-35; మార్కు 13:14-31; లూకా 21:20-36)

**నిజమైన సూచన (మత్తయి 24:15, 16; మార్కు 13:14ఎ; లూకా 21:20)**

యెరూషలేము నాశనానికి నేరుగా సంబంధంలేని సంభవాలను ప్రభువు పేర్కొన్న తరువాత, తన అనుచరులు కనిపెట్టవలసిన సూచనను ఆయన సూచించారు: "కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయవస్తువు పరిశుద్ధ స్థలమందు నిలుచుట మీరు చూడగానే – చదువువాడు గ్రహించుగాక – యూదయలో ఉండువారు కొండలకు పారి పోవలెను" (మత్తయి 24:15, 16). "మరియు నాశనకరమైన హేయవస్తువు నిలువరాని స్థలమందు నిలుచుట మీరు చూచినప్పుడు" అని మార్కు అన్నాడు (మార్కు 13:14ఎ).

"నాశనకరమైన హేయవస్తువు నిలువరాని స్థలమందు నిలుచుట" అనే దానికి కొందరు తమకు యిష్టమైన ఊహలు చెప్పనారంభించారు. కాని సువార్త రచనలు దైవప్రేరేపితమైన వ్యాఖ్యానాన్ని లేక భావాన్ని యిస్తున్నాయి. దీనికి సమాంతరమైన లూకా లేఖన భాగం ప్రభువు యిలా చెప్పినట్టు దాఖలు చేస్తుంది: "యెరూషలేము దండ్లచేత చుట్టబడుట మీరు చూచినప్పుడు దాని నాశనము సమీపమైయున్నదని తెలిసికొనుడి" (లూకా 21:20). క్రీ.శ. 60ల్లో యెరూషలేము రోమా దండ్లచేత చుట్టబడినట్టు అప్పుడు యెరూషలేములో నివసించినవారు చూచారు.

"నాశనకరమైన హేయవస్తువును" గూర్చి "ప్రవక్తయైన దానియేలు" ద్వారా పలికాడని ప్రభువు తన శ్రోతలకు గుర్తు చేశారు. "నాశనకరము," "హేయము" అనే మాటలు ఆయా పొందికలలో దానియేలు గ్రంథంలో పలు మార్లు కన్పిస్తాయి (9:26, 27; 11:31; 12:11). దానియేలు 11:31; 12:11లు సెలూసిడ్ రాజైన యాంటి యోకస్ ఎపిఫినాస్‌ను సూచించియుండవచ్చు. యెరూషలేములోనికి నిజ దేవునికి సంబంధించని పూజ పునస్కారాలు తేడానికి అతడు ప్రయత్నించాడు. అది మెకెబ్బీల తిరుగుబాటుకు (క్రీ.పూ. 167) దోహదమయ్యింది,[2] కాని దానియేలు 9:26, 27 రోమీయులచే యెరూషలేము నాశనానికి సంబంధించి నేరైన రెఫరెన్సు అయ్యింది. జనులు మెస్సీయను నిరాకరించిన కారణాన్నిబట్టి, పట్టణము, దేవాలయము రెండును నాశనం చేయబడతాయని దానియేలు ప్రవచించాడు. దానియేలు 9లో దానికి దీనికి సంబంధించిన ప్రయోగాలను చూడు: "... ఏమియు లేకుండ అభిషిక్తుడు [మెస్సీయ] నిర్మూలము చేయబడును [నిరాకరింపబడి చంపబడుతారు]. వచ్చునట్టి రాజు యొక్క ప్రజలు పవిత్ర

పట్టణమును పరిశుద్ధ ఆలయమును నశింపజేయుదురు" (దానియేలు 9:26).[3] David Rechtin యిలా రాశాడు,

> నాశనము చేయు ఆ హేయమైనది టైటస్ నాయకత్వం క్రింద వచ్చే రోమా సైన్యం ["వచ్చునట్టి రాజు" టైటస్; 9:26బి]. అతడు క్రీ.శ.70లో యెరూషలేమును ఓడించాడు.
>
> ఈ సంఘటనను "నాశనకరమైన హేయమైనది" దానియేలు చేత సూచించబడింది ఎందుకంటె దావీదు పట్టణము రోమా సైన్యంచే నాశనం చేయబడింది.[4] – విగ్రహ సంబంధమైన బంధము దానికున్నందున హేయమైన శక్తి అది అనబడింది. దానియేలు విశేషమైన ప్రవచనపు నెరవేర్పుగా హెబ్రీ జనాంగం నాశనం చేయబడినట్టు యూదులే గుర్తించారు. యూదుల చరిత్రకారుడైన జోసీఫస్ యిలా చెప్పాడు, "మన దేశము వారిచేత నాశనం చేయబడాలని దానియేలు రోమా ప్రభుత్వాన్ని గూర్చి వ్రాశాడు."[5]

## నిజమైన సూచన కనబడినప్పుడు ఏమి చేయాలి (మత్తయి 24:16–20; మార్కు 13:14బి–18; లూకా 21:21, 23)

"యెరూషలేము దండ్లతో చుట్టబడినప్పుడు," ప్రభువు శిష్యులు క్షేమమైన స్థలాలకు పారిపోవాలి (మత్తయి 24:16; మార్కు 13:14బి; లూకా 21:21ఎ). "మిద్దెమీద ఉండువాడు తన యింటిలో నుండి ఏదైనను తీసికొని పోవుటకు దిగకూడదు పొలములో ఉండువాడు, తన బట్టలు తీసికొని పోవుటకు ఇంటికి రాకూడదు" (మత్తయి 24:17, 18; మార్కు 13:15, 16; లూకా 21:21బి). ఇంకో విధంగా చెప్పాలంటే, "నీవు పట్టణములో ఉన్నట్టయితే, సామాగ్రి సర్దుకుందామని జాగు చేయకు; నీవు పట్టణానికి వెలుపల ఉంటే, తిరిగి యింటికి రావద్దు. వెంటనే యెరూషలేమునకు దూరంగా పారిపో!"

ప్రభువు యింకను యిలా అన్నారు: "అయ్యో, ఆ దినములలో గర్భిణులకును పాలిచ్చువారికిని శ్రమ" (మత్తయి 24:19; మార్కు13:17 చూడు; లూకా 21:23ఎ). గర్భిణులకు పాలిచ్చు తల్లులు ప్రయాణం చేయడం కష్టమైపోతుంది.[6] "... మీరు పారిపోవుట చలికాలమందైనను విశ్రాంతి దినమందైనను సంభవింపకుండవలెనని ప్రార్థించుడి" అని ఆయన అన్నారు (మత్తయి 24:20; మార్కు 13:18). సబ్బాతు దినాన పట్టణపు గుమ్మాలు మూయబడతాయి,[7] చలికాలంలో ప్రయాణం కష్టంగా ఉంటుంది (కాలక్రమంలో, ఈ విషయాలను గూర్చి క్రైస్తవుల ప్రార్థనలకు బదులు వచ్చింది. రోమా సైన్యం ఆకు రాలుకాలంలో వచ్చింది).

గత పాఠంలో అన్న పాయింటును తిరిగి అంటున్నా: అది రెండవ రాకడయేనముకో, గర్భిణియైతేనేమి పాలిచ్చు పిల్లయైతేనేమి? ఏ రుతువు, ఏ దినము ఏ వారమైతేనేమి? ఏమి పట్టింపు ఉండదు. అయినా, యెరూషలేము నుండి పారిపోడానికి ఈ పరిస్థితులన్నీ ఆటంకమౌతాయి.

"చదువువాడు గ్రహించును గాక" అని అటు మత్తయి యిటు మార్కు ప్రస్తావించారు (మత్తయి 24:15; మార్కు 13:14). ఆది క్రైస్తవులు క్రీస్తు వారి సందేశాన్ని గ్రహించి యెరూషలేము నాశనము కాకముందే అక్కడ నుండి తప్పించుకొని పోయారని దాని తరువాత వచ్చిన చరిత్ర బయలుపరచుతుంది. రోమా సైన్యం వస్తుందని విన్నప్పుడు కొందరు వెళ్లిపోయి

ఉండవచ్చు. ఆ ముట్టడి తొలిగినప్పుడు యితరులకు ఆ అవకాశం వచ్చింది.

> క్రీ.శ.300 ప్రాంతంలో జీవించిన సంఘ చరిత్రకారుడైన ఇసూబియస్ ఒక రమ్యమైన కథ చెప్పాడు. యెరూషలేము ముట్టడి తాత్కాలికంగా ఎత్తివేసిన కాలముందట.[8] చక్రవర్తియైన విటేవియస్ మరణించాడు, ఆ సమయంలో యెరూషలేము నాశనము సైన్యాధిపతియైన వెస్పేసియనుకు అప్పగింపబడియుంది. విటేవియస్ స్థానంలో వెస్పేసియన్ అధిపతిగా ఉండాలని రోమా సెనేట్ వర్తమానం పంపింది. వెస్పేసియన్ వెళ్లిపోయినప్పుడు, అతని కుమారుడైన టైటస్ ఆ ముట్టడికి సైన్యాధిపతిగా చేయబడ్డాడు. ఆ అధికారపు మార్పిడి సమయంలో, ముట్టడికి కొంత వ్యవధి వచ్చింది. క్రైస్తవులు, క్రీస్తు మాటలయందు నమ్మికయుంచి, – ఆ అవకాశాన్ని యెరూషలేమునుండి పారిపోడానికి ఉపయోగించుకొని యోర్దాను నది దాటి పెల్ల అనే నగరానికి చేరుకున్నారు. ఈ విధంగా, వారు ఆ భయంకరమైన నాశనాన్ని తప్పించుకున్నారు. ఇసూబియస్ ప్రకారం, ఆ ముట్టడి సమయంలో, ఏ ఒక్క క్రైస్తవుడును హాని పొందలేదు.[9]

## రాబోయే సంఘటన విధానం (మత్తయి 24:21–28; మార్కు 13:19–23; లూకా 21:22–24)

మత్తయి 24లో తరువాత భాగము యెరూషలేము నాశనాన్ని వర్ణిస్తుంది. అది భయంకరంగా ఉండబోతుందని ప్రభువు ముందుగానే సూచించారు.

> లోకారంభమునుండి ఇప్పటివరకు అట్టి శ్రమ కలుగలేదు,[10] ఇక ఎప్పుడును కలుగబోదు. ఆ దినములు తక్కువ చేయబడక పోయినయెడల ఏ శరీరియు తప్పించుకొనదు; ఏర్పరచబడినవారి నిమిత్తము[11] ఆ దినములు తక్కువ చేయబడును (మత్తయి 24:21, 22; మార్కు 13:19, 20 చూడు).

మరల, ఆయన యిలా అన్నారు,

> లేఖనములలో వ్రాయబడిన వన్నియు నెరవేరుటకై అవి ప్రతి దండన దినములు,[12] ఆ దినములలో గర్భిణులకును పాలిచ్చువారికిని శ్రమ. భూమి మీద మిక్కిలి యిబ్బందియు ఈ ప్రజల మీద కోపమును వచ్చును. వారు కత్తివాత కూలుదురు; చెరపట్టబడినవారై సమస్తమైన అన్యజనుల మధ్యకు పోవుదురు; అన్య జనుల కాలములు సంపూర్ణమగువరకు[13] యెరూషలేము అన్యజనులచేత త్రొక్కబడును (లూకా 21:22–24).

ఈ మాటలు తీవ్రంగా ఉన్నట్టు వినిపిస్తున్నాయి, కాని వాస్తవం ప్రవచించిన విధంగానే ఉన్నట్టు చరిత్ర బయలుపరచుతుంది.

యెరూషలేము ముట్టడిలోను, లేకుండానూ మూడు సంవత్సరాలు కొనసాగింది. పస్కాపండుగకు వచ్చిన యాత్రికులతో పట్టణమంతయు కిటకిటలాడుతున్నప్పుడు ముట్టడి ఆరంభమయ్యింది. ముట్టడి సమయంలో, లోపల చిక్కుకున్నవారు బ్రదికియుండడానికి బహుదైన్యమైన పద్ధతులను అనుసరించారు.[14] చివరిగా, క్రీ.శ.70లో, పట్టణాన్ని

పట్టుకొనడంలో టైటస్ విజయం సాధించాడు. రోమీయులు పట్టణంలో ప్రవేశించినప్పుడు, వారు వేలకొలది మంది యూదులను చంపారు.[15] అనేకులు చిత్రహింసలకు గురిచేయబడ్డారు, చంపబడ్డారు. సిలువకు స్థలం లేక దొరుకకపోయ్యేవరకు, "దేహాలకు సిలువలు కరువయ్యేవరకు సిలువ వేయబడ్డారు."[16] "పట్టణంలోగాని దాని చుట్టుపట్లగాని ఒక్క యూదుడైనా బతికి ఉండకుండా వేలకొలది మంది బందీలుగా పట్టబడ్డారు."[17]

రోమీయులు పట్టణాన్ని దేవాలయాన్ని ధ్వంసం చేశారు, దాన్ని కాల్చివేశారు (మత్తయి 22:7 చూడు). ఆ అగ్నితాకిడికి దేవాలయంలో బంగారం కరిగిపోయింది,[18] ఆ లోహాన్ని వారు స్వాధీన పరచుకొనడానికి అక్షరార్థంగా "రాతిమీద రాయి లేకుండ" పడద్రోశారు. "రాతిమీద రాయి యొకటియైనను ఇక్కడ నిలిచియుండకుండ పడద్రోయబడునని" ప్రభువు తెలిపారు గదా? (మత్తయి 24:2). విశేషంగా, "ఆ దేవాలయంలో ఒకటి, రెండు రాళ్ళలోని భాగాలు మాత్రమే పురాతత్వవస్తు శాస్త్రజ్ఞులు గుర్తు పట్టగలిగారు."[19] యెరూషలేము నాశనం సంపూర్ణంగా జరిగింది. ఆ తరువాత దాన్ని సందర్శించిన వారు అక్కడ ఎవరైనా జీవించారన్నది నమ్మడం కష్టమైనట్టుగా మారిపోయిందట.[20]

ఆ విపత్తుకు నడుమ నకిలీ క్రీస్తులు లేచి తప్పుడు నిరీక్షణలు యివ్వజూచిన దాన్ని ప్రభువు ఎదురు చూచారు (మత్తయి 24:23-25[21]; మార్కు 13:21-23). ఆయన "ఇక్కడ ఉన్నాడు" లేక "అక్కడ ఉన్నారు" అంటూ జనులు పుకారులు లేపుతారు. "వారిని నమ్మవద్దని" క్రీస్తు ప్రభువు తెలిపారు (మత్తయి 24:26). ప్రభువు చివరిగా తిరిగి వచ్చినప్పుడు, ఎవడును అలా ప్రకటించుకునేది ఉండబోదు.-ఎందుకంటె అందరికి అది తెలిసిపోతుంది. "మెరుపు తూర్పున పుట్టి పడమటివరకు ఏలాగు కనబడునో ఆలాగే మనుష్యకుమారుని రాకడయునుండును" (మత్తయి 24:27; ప్రకటన 1:7 చూడు).[22]

నకిలీ క్రీస్తుల ద్వారా యివ్వబడే ఏ నిరీక్షణయైనా తప్పు నిరీక్షణయే, ఎందుకంటే యెరూషలేము గతి ముద్రించబడింది. దేవునివైపు తిరగడానికి యూదుల దేశానికి ప్రతి అవకాశం యివ్వబడింది. ఎందుకంటే, సువార్త కూడా తొలిగా యూదులకే ప్రకటింపబడుతుంది (రోమా. 1:16); అయితే దేవుని కనికరపు అవకాశాలు నిరాకరించబడతాయి. దేవునితో ఇశ్రాయేలుకున్న జాతీయ బాంధవ్యం తెగిపోయిందన డానికి యెరూషలేము నాశనము రుజువుగా ఉంటుంది. (ముందుగా చూచి) భవిష్యత్తు చూపుతో, మహా గొప్ప వైద్యుడు, "రోగి చనిపోయినట్లు ప్రకటించాడు-అన్నట్టు," "పీనుగ ఎక్కడ ఉన్నదో[23] అక్కడ గద్దలు పోగవును" అని ప్రభువు ప్రకటించారు (మత్తయి 24:28).

**వెనువెంట వచ్చే స్పష్టమైన సంఘటనలు (మత్తయి 24:29-31; మార్కు 13:24-27; లూకా 21:25-28)**

కఠినమైన అధ్యాయంలోని కష్టమైన భాగాలను ఇది మన ముందుంచుతుంది:

> ఆ దినముల శ్రమ ముగిసిన వెంటనే చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతిని ఇయ్యడు, ఆకాశమునుండి నక్షత్రములు రాలును, ఆకాశమందలి శక్తులు

> కదిలింపబడును. అప్పుడు మనుష్యకుమారుని సూచన ఆకాశమందు కనబడును. అప్పుడు మనుష్యకుమారుడు ప్రభావముతోను మహా మహిమతోను ఆకాశ మేఘారూఢుడై వచ్చుట చూచి, భూమి మీదనున్న సకల గోత్రములవారు రొమ్ముకొట్టుకొందురు. మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశముయొక్క ఈ చివర నుండి ఆ చివరవరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొనిన వారిని పోగుచేతురు. (మత్తయి 24:29–31; మార్కు 13:24–27; లూకా 21:25–28).

ఈ వచనాలలోని పదజాలం రెండవ రాకడ అన్నట్టు వినిపిస్తాయి. అనేకులు నమ్మినట్టు, తన చర్చలో ప్రభువు ఒక అంశం నుండి మరొక అంశానికి జంప్ చేసియున్నట్టయితే, ఒకవేళ ఆయన ఆ సంఘటననే సూచించియుండవచ్చు. ఏది యెలాగున్నా, "ఇవన్నియు" మత్తయి 24:34వ వచనంలో చెప్పినవాటిలో 29నుండి 31వ వచనాల్లోనివి చేర్చబడియున్నట్టయితే మాత్రం, క్రీస్తు మనస్సులో వేరే సంఘటన ఉండియుండవచ్చు.

తక్కిన అవకాశాల కొరకు మనం వెతుకుతుండగా, ప్రభువువారి యూదామత శ్రోతలు ప్రవచనపు భాషతో పరిచయం గలవారన్న సంగతి మనం మరచి పోకూడదు.[24] మత్తయి 24:29–31లో ఉపయోగించబడిన పదాలు ప్రళయ సంబంధమైన సంఘటనలను సూచించడానికి వాడినట్టు బైబిలు వేరేచోట్ల తెలుపుతుంది. ఉదాహరణకు, సూర్యుడు, చంద్రుడు నక్షత్రములు గురుతుల భాష ఉపయోగించేది రాజులు రాజ్యాలు పడిపోడానికి సూచనగా ఉపయోగించబడ్డాయి. నేడు మనం "earth shaking" అనే ప్రయోగం మిక్కిలి ముఖ్యమైన సందర్భాలను సూచించడానికి ఉపయోగిస్తునట్టే.

- బబులోను పతనాన్ని సూచించడానికి ఈలాటి పదజాలం వాడబడింది (యెషయా 13:1, 9–11).
- ఏదోము పతనాన్ని ప్రవచించడానికి ఉపయోగించబడింది (యెషయా 34:4, 5).
- ఫరోను కూలద్రోయడానికి యిది ఉపయోగించబడింది (యెహెజ్కేలు 32:2, 7, 8).[25]

మరల, "ప్రభువు రాక," (లేక ఆలాటి ప్రయోగం) మనుష్యుల మధ్య ప్రభువు తన ఉద్దేశాన్ని నెరవేర్చుకునే సాధారణమైన విధానాన్ని అది సూచించవచ్చు :[26]

- దేవుడు ఐగుప్తును నాశనం చేయడానికి "వచ్చుచున్నాడు" (యెషయా 19:1).
- తన రాజ్య/సంఘాన్ని స్థాపించడానికి "వస్తానని" ప్రభువు వాగ్దానం చేశారు (మత్తయి 16:28; మార్కు 9:1తో పోల్చి చూడు). (ఆయన మరణ, సమాధి, పునరుత్థానముల తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు రోజున (అపొ. 2లో) అది నెరవేర్చబడింది.

మత్తయి 24:29–31కి మనం అర్థం చెప్పేటప్పుడు, కనీసం మూడు వాస్తవాలనైనా

మన మనస్సుల్లో ఉంచుకోవాలి: (1) యెరూషలేము "నాశనమనే దినముల శ్రమ గతించిన వెంటనే" (29 వ.) 29 నుండి 31వ వచనం వరకుగల సంఘటనలు జరుగుతాయని ప్రభువు సెలవిచ్చారు. (2) సంభవం కాని, సంభవాలే గాని అప్పుడు జీవించుతున్న వారి జీవిత కాలంలో జరిగాయని 34వ వచనం సూచించింది. (3) 29నుండి 31 వరకు ఉపయోగించబడిన పదాలు రెండవ రాకడకు కాక యితర సంభవాలను సూచించడానికి ఉపయోగించవచ్చు. వీటినన్నిటిని మనస్సులో ఉంచుకొని, మత్తయి 24:29–31 యొక్క భావాన్ని న్యాయ సమ్మతంగా చూడవచ్చు:

*వచనం 29:* యెరూషలేమును, దేవాలయమును నాశనం చేయబడినప్పుడు, యూదుల దేశము కూలిపోయినట్టు అది సూచించింది.

*వచనం 30ఎ:* "మనుష్యకుమారుని సూచన" – దేవాలయము నాశనం.[27] ప్రభువు వారి ప్రవచనంలో యెరూషలేము నాశనం – దాని నెరవేర్పును తన శ్రోతలు స్వయంగా చూడబోతారు.[28] యెరూషలేము సంపూర్ణంగా నాశనం చేయబడడం ప్రభువు ప్రవచనం నెరవేర్చబడింది గనుక ఆయనను నమ్మకోవచ్చని తెలుపుతుంది. ఆయన మెస్సీయ అనడానికి అది ఒక "సూచన"యైయుంది గనుక ఆయన యందు నమ్మికయుంచి లోబడవలసియుంది.

*వచనం 30బి:* యెరూషలేము నాశనం చేయబడినప్పుడు, భూమి మీదనున్న గోత్రములవారు విలపిస్తారు,

*వచనం 30సి:* ఆ సమయంలో, మనుష్యకుమారుని "రాకకు" ప్రతిదీ సిద్ధం చేయబడింది – అంటే, లోకం కొరకు తన రక్షణ సంకల్పాన్ని కొనసాగించడానికి. "ఇవి జరుగ నారంభించినప్పుడు ... మీ విడుదల (redemption) సమీపించియున్నదని" ప్రభువు అన్నారు (లూకా 21:28).

*వచనం 31:* ఇంతవరకు మన వివరణ రైటైయున్నట్టయితే, సువార్త సర్వలోకానికి ప్రకటింపబడుతుందని గురుతుల రూపంలో ప్రవచించడమైయుంటుంది. "దూతలు" అనే దానికి గ్రీకు పదం "వర్తమానికులని" అర్థమిస్తుంది. దేవుని దూతలు (వర్తమానికులైన) సువార్తికులు లోకమంతటికి వెళ్లి ఏర్పరచబడిన తనవారిని (అంటే, సువార్తకు విధేయులైనవారిని) పోగుచేయలేరు.

ఈ విధానాన్ని నీవు తొలిసారిగా ఆలోచించినప్పుడు యిది నీకు అంగీకారంగా ఉండవచ్చు లేకపోవచ్చు, కాని దీన్ని నిరాకరించకముందు, రెండు సంగతులను ఆలోచించు: (1) ఈ వ్యాఖ్యానం ఈ మార్గంలో త్రవ్వబడిన కొన్ని గోతులలో పడకుండ చేస్తుంది.[29] (2) లేఖనాల్లో యితర చోట్ల ఉన్న ప్రవచనపు సింబాలిజం యొక్క ప్రయోగంతో పొందిక కలిగియుంటుంది, మరియు చర్చలో ఉన్నది తేటైన క్రొత్తనిబంధన ఉపదేశానికి అనుకూలంగానే ఉంది.

**"ఈ తరము గతించదు" (మత్తయి 24:32–35; మార్కు 13:28–31;**

లూకా 21:29-36)

యెరూషలేము నాశనమునకు సంబంధించి ప్రభువు తన ఉపదేశాన్ని ముగించేటప్పుడు, "ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను" (లూకా 21:29ఎ). "అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి" (మత్తయి 24:32, 33; మార్కు 13:28, 29; లూకా 21:29-31). "ఈ సంగతులు" అనే మత్తయి 24:33; మార్కు 13:30లోని మాటలు, ప్రభువు అప్పటివరకు చెప్పిన అన్నిటిని, ప్రత్యేకంగా, "నాశనకరమైన హేయవస్తువు" (మత్తయి 24:15; లూకా 13:14) – అంటే, "యెరూషలేము దండ్లతో చుట్టబడుట" (లూకా 21:20) అనే దానిని నొక్కి చెప్పాయి. అంజూరపు చెట్టు ఆకులను చూస్తుంటే, వేసవికాలం సమీపిస్తున్నట్టు వారికి తెలుస్తుంది. అలాగే రోమా సైన్యం వస్తున్నప్పుడు యెరూషలేము నాశనం సమీపమైయున్నదని వారు ఎరుగగలరు.[30]

కీలకమైన వచనం దగ్గరకు యిది మనలను తెస్తుంది. "ఇవన్నియు జరుగువరకు ఈ తరము గతింపదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మత్తయి 24:34; మార్కు 13:30; లూకా 21:32 చూడు). "ఇవన్నియు" అనేది ముందు వచనంలాటి అర్థమే (మత్తయి 24:33): ప్రభువు చర్చించేదంతా రోమా సైన్యం యెరూషలేమును ముట్టడిస్తుందని తరువాత నాశనం వస్తుందని నొక్కి చెప్పడానికి ప్రభువు దీనిని చర్చించారు.

మన గత పాఠంలో, "తరము" అంటే, ఒక ప్రత్యేకమైన కాలంలో జీవించేవారి జీవితకాలం అనుకున్నాం.[31] "తరము"తో మత్తయి "ఈ" ఉపయోగించినప్పుడు, ఆయన ఎవరితో మాట్లాడుతున్నారో వారికి, అంటే సమకాలిక జనులకు అది చెందుతుందని భావం (11:16; 12:41, 42లను చూడు).[32] ప్రభువైన యేసు ఆ మాటలు పలికిన నలభై సంవత్సరాల లోపే, క్రీ.శ.70లో యెరూషలేము నాశనం చేయబడింది; అంటే, క్రీస్తు ఏ జనులతో మాట్లాడారో వారి జీవిత కాలంలోనే అది జరిగింది.

ప్రభువు యెరూషలేము నాశనం గూర్చి చెప్పినది నిశ్చయమేనా? ఆయన యిలా అన్నారు: "ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏమాత్రమును గతించవు" (మత్తయి 24:35; మార్కు 13:31; లూకా 21:33లను చూడు). ఆయన ప్రవచించినట్టే, క్రీస్తువారి మాటలు నెరవేరినట్టు మనం చూచాం.

## రెండవ రాకడ (మత్తయి 24:36-51; మార్కు 13:32-37)

మత్తయి 24:36 ఆరంభంలో క్రీస్తు మరొక అంశాన్ని చర్చించారు. ఇది వాస్తవమని పలువిషయాలు సూచిస్తున్నాయి:[33] (1) "అయితే":[34] అనే పదంలో ఆయన వేరొక అంశాన్ని పరిచయం చేశారు. "అయితే ఆ దినమును గూర్చియు గడియను గూర్చియు ..." (మత్తయి 24:36; మార్కు 13:32 చూడు). (2) ఆ "దినములు" బహువచనానికి (మత్తయి 24:22, 29; మార్కు 13:20, 24), "ఆ దినము" అనే ఏక/వచనానికి వ్యత్యాసం చూడు (మత్తయి 24:36; మార్కు 13:32 చూడు).[35] (3) మత్తయి 24:36కు ముందు వెనక చర్చించిన విషయాలకు అనేక వ్యత్యాసాలు చూడవచ్చు.[36] ఉదాహరణకు, ఆ అధ్యాయపు తొలి భాగంలో, ఆయన వారికి ఒక సూచననిచ్చారు. దాన్ని బట్టి

యెరూషలేము నాశనం చేయబడుతుందని వారికి తెలుసు. (దానికి "సూచన" రోమా సైన్యం పట్టణాన్ని ముట్టడి వేయడం [లూకా 21:20].) తరువాత, ఏ విధమైన హెచ్చరిక లేని మరియొక సంఘటనను ఆయన చర్చించారు. ఆ సంఘటన రెండవ రాకడ. మరో విధంగా చెప్పాలంటే, మత్తయి 24:36లో, మత్తయి 24:3లో కన్పించే రెండవ రకపు ప్రశ్నలకు జవాబు చెప్ప సిద్ధంగా ఉన్నారు: "... నీ రాకడకును ఈ యుగ సమాప్తికిని సూచన లేవి?"

## "అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు"

### (మత్తయి 24:36–41; మార్కు 13:32)

నీ రాకడకును యుగసమాప్తికిని "సూచన" ఏదని శిష్యులు అడిగినందుకు, ఆయన రెండవ రాకడకు సూచన ఏమి ఉండదు అని ప్రభువు తెలిపారు. "అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే (యెరుగును) గాని, యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు" (మత్తయి 24:36; మార్కు 13:32లను చూడు).[37]

> ... క్రీస్తు ... ఆయన ఎప్పుడు వచ్చేది ఆయనకే తెలియదని గట్టిగా నొక్కి చెప్పారు. ఆయనకే తెలియనప్పుడు ఆయన సూచన ఎలా యిస్తారు? అర్థము వివరించు విధానంలో, క్రీస్తు తన శిష్యులకు ఏమి చెప్తున్నారంటే, "అవును, యెరూషలేమును, దేవాలయమును నాశనమయ్యేదాన్ని సూచించడానికి సూచనలున్నాయి ... నా రెండవ రాకడకు సంబంధించినంత మట్టుకు, నాకు తెలిసినదంతా మేఘములమీద మహా ప్రభావముతోను గొప్ప మహిమతోను వస్తాను ... నాకు ఏ సూచన తెలియదు గనుక నేను ఏ ప్రత్యేకమైన సూచనను యివ్వలేను."[38]

ప్రభువు రెండవ రాకడను గూర్చి ముందు జాగ్రత్తగల సూచనలేవీ ఉండవు గనుక నోవహు రోజుల్లో జలప్రళయం ఊహించని అనేకులను కమ్మినట్టు ఆయన రాకను ఊహించని అనేకులను ఆవహించింది:[39] "జలప్రళయమునకు ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్లిన దినము వరకు, వారు తినుచు త్రాగుచు పెండ్లి చేసికొనుచు పెండ్లికిచ్చుచుండిరి" (మత్తయి 24:38; 37–39 వచనాలు).

తినుచు, త్రాగుచు, పెండ్లిండ్లు చేసికొనుచు అని ప్రభువు పలికినప్పుడు, జీవితానికి సంబంధించిన మామూలు కార్యకలాపాలు తప్పని ఆయన అన్నారా? లేదు. తన రాకడకొరకు హృదయాల్లోను జీవితాల్లోను సిద్ధంగా ఉన్నంతవరకు, వాటిని జరిగించడం సరియైనదియు క్రమమైనదియునై యుంటుంది. తన రాకడ సమయానికి పొలంలో పనిచేసే యిద్దరు మనుష్యులను గూర్చిన ఉదాహరణను ఆయన యిచ్చారు. "ఒకడు తీసికొనిపోబడును ఒకడు విడిచిపెట్టబడును" అని ఆయన తెలిపారు (మత్తయి 24:40). "తీసికొనిపోబడును" అంటే, పరలోకమందు దేవునితో ఉండడానికి తీసికొని పోబడుతాడని అర్థం (అపొ. 1:2, 11తో పోల్చు). అదే సమయంలో, "విడిచిపెట్టబడును" అనేది – దేవుని నుండి వేరుచేయబడి నిత్యము నరకములో వేయబడడాన్ని సూచిస్తుంది (2 థెస్స.

1:7–9).[40] వారిద్దరు సాధారణంగా పురుషులు చేసే బహు సాధారణమైన పనినే చేస్తున్నారు; అయితే ప్రభువు రాకడకు ఒకడు సిద్ధపడ్డాడు ఒకడు సిద్ధపడలేదు.[41] ఆనాటి స్త్రీలు సహజంగా చేసే మరొక పనిలో యిద్దరు స్త్రీలు ఉన్నట్లు క్రీస్తు ఉదహరించారు (మత్తయి 24:41).

**"మెలుకువగానుండు" (మత్తయి 24:42–51; మార్కు 13:33–37).**

దేవుడు ఈ చర్చను మనకొరకు భద్రము చేసిన ప్రాథమిక కారణం దగ్గరకు కనీసం మత్తయి 24:42–51లో చూస్తాం: నీకు నాకు ఈ సందేశం అవసరం. ప్రభువు ఎప్పుడు తిరిగి ప్రత్యక్షమౌతారో మనకు తెలియదు గనుక, మనం ఎల్లవేళ్లలా సిద్ధంగా ఉండాలి. "కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలుకువగా నుండుడి" (మత్తయి 24:42; మార్కు 13:33 చూడు). ఆయన రాకడ రాత్రులందు వచ్చే దొంగలా ఉంటుంది, ఎదురుచూడనట్టే (మత్తయి 24:43, 44; 1 థెస్స. 5:2; 2 పేతురు 3:10 చూడు).[42] తన యజమానుడు తిరిగివచ్చి, తన దాసులతో ఒకడు సిద్ధపడని స్థితిలో ఉన్నట్టు కనుగొనుటను పోలియుంటుంది (మత్తయి 24:45–51; మార్కు 13:34 చూడు).[43] ఇందులో దేవుని సేవకుడైన ప్రతివానికి క్రీస్తు సందేశముంది:

> ఇంటి యజమానుడు ప్రొద్దు గ్రుంకివచ్చునో, అర్ధరాత్రి వచ్చునో, కోడి కూయునప్పుడు వచ్చునో, తెల్లవారునప్పుడు వచ్చునో, యెప్పుడు వచ్చునో మీకు తెలియదు. – ఆయన అకస్మాత్తుగా వచ్చి మీరు నిద్రబోవుచుండుట చూచునేమో గనుక మీరు మెలకువగా నుండుడి. నేను మీతో చెప్పుచున్నది అందరితోను చెప్పుచున్నాను; మెలకువగా నుండుడనెను (మార్కు 13:35–37).

మత్తయి 25లో, సిద్ధపడియుండడం అవసరమనే విషయం మీద ప్రభువు దృష్టి నిలిపి పదిమంది కన్యకల ఉపమానం తెలియజేశారు: వారిలో అయిదుగురు బుద్ధిగలవారు, అయిదుగురు బుద్ధిలేనివారు. పెండ్లి కుమారుని రాకకు అయిదుగురు సిద్ధపడ్డారు, అయిదుగురు సిద్ధపడలేదు (1–13 వచనాలు). తలాంతుల ఉపమానంలో, మన గృహ నిర్వాహకత్వాన్ని గూర్చి మనలో ప్రతి ఒక్కరు లెక్కచెప్పవలసిన దినాన్ని గూర్చి క్రీస్తు బోధించారు (14–30 వచనాలు). ప్రభువు వచ్చునప్పుడు జరిగే తీర్పును చిత్రిస్తు 25వ అధ్యాయం ముగుస్తుంది (31–46 వచనాలు). "క్రీస్తు జీవితం, 11"లో మన తరువాత పాఠం "సిద్ధపడియుండుట"తో ప్రారంభిద్దాం.

## ముగింపు

ఈ పాఠం మత్తయి 24 పై కేంద్రీకరించబడింది. ఆ అధ్యాయంపై అడుగదగిన ప్రతి ప్రశ్నకు నేను జవాబిచ్చానా? లేదు, కాని తప్పుదారికి తొలిగిపోకుండడానికి నేను కొన్ని ఆలోచనలను నీ యెదుట ఉంచాను, పరిశీలనగా చదువు. జీవితకాలమంతా ఆలోచించినా కూడా, నీకు యింకా ప్రశ్నలు ఉండవచ్చు, నాకును ఉన్నాయి.

అంటే ఈ అధ్యాయం నుండి మనం ఏం నేర్చుకోలేమని దాని ఉద్దేశమా? తప్పకుండా "కాదు."[44] ఈ అధ్యాయంలో యెరూషలేము నాశనముపై కేంద్రీకరించబడిన భాగంలో నేర్చుకోదగిన కొన్ని సత్యాలు ఈ క్రింద పేర్కొనబడ్డాయి:

- దేవుని తీర్పును ఎవడూ తప్పించుకోలేడు.
- దేవుడు ఏదైనా చెప్పితే, దానికి అర్థం అదే (ఆయన పట్టించుకుంటాడు).
- తాను ఏమని చెప్పుకున్నారో, యేసు అదే అయ్యున్నారు. యెరూషలేము నాశనమును గూర్చిన/ఆయన ప్రవచనాలు అక్షారాలా నెరవేర్చబడింది. గనుక, దైవప్రేరేపితులైన తన లేఖికుల ద్వారా చెప్పినదాని నంతటిని జాగ్రత్తగా ఆలకించుదాం.

ఆ అధ్యాయంలో రెండవ రాకడను నొక్కి పలికిన భాగం నుండి మనం నేర్చుకొనగలిగిన కొన్ని సత్యాలు ఈ క్రింద యివ్వబడ్డాయి:

- క్రీస్తు తిరిగి ప్రత్యక్షమౌతారు (వస్తారు)!
- ఆయన ఏ సమయంలోనైనా రావచ్చు. ఆ సమయం ఎవనికినీ తెలియదు.
- "–నా తండ్రి చేత ఆశీర్వదింపబడినవారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" అని ఆయన చెప్పగా వినడం కొరకు మనం ఎల్లవేళ్లలా సిద్ధంగా ఉండాలి (మత్తయి 25:34)!

## నోట్సు

మత్తయి 24కు F. Furman Kearley entitled "An Exegesis of Matthew 24," *Abilene Christian University Lectures* (1980): 118-35; Stafford North's video series *The Book of Revelation* (produced by Fite-Davis); and a transcript of a lecture by Roy Deaver called "Premillennialism: Matthew Chapters 24 and 25 Do Not Teach It!" (1976 Bellview preacher training school lectureship). Two of my sources on the so-called A.D.70 doctrine "యేసు క్రీ.శ. 70లో తిరిగి వచ్చారా" Stafford North, Oklahoma Christian University lectureship (1991). *Studies in Biblical Eschatology,* vol.1 (Marietta, Ohio: Therefore Stand Publications, 1981).

క్రీస్తు జీవితం, 11లో ప్రారంభ ప్రసంగం "ఆయన బయలుదేరి వెళ్లు చుండగా (1)" అనేదాని మొదటి భాగం నుండి తీయబడింది. "రాజు వస్తున్నాడు" అనే ప్రసంగమును "క్రీస్తు జీవితం, 7"ను చూడు. పాఠం చివరిలో వివరణను చూడు.

## సూచనలు

[1]"ఆయన బయలుదేరగా" (1) అనే మొదటి పాఠములోనుండి ఈ విషయాన్ని రివ్యూ చెయ్యి. [2]ప్రాథమిక మూలాల కొరకు, 1 మెక్కాబీ 1:54; 2 మెక్కాబీ 6:4, 5; Josephus *Antiquities* 12.5. 4 చూడు. [3]"దానియేలు 9:26, 27పై వివరాలకు "దానియేలు, 2" ట్రూత్ ఫర్ టుడే (జూన్, 2001; ఆంగ్ల సంచికను) చూడు. [4]"హేయమైనది" పాతనిబంధనలో విగ్రాహారాధన, ఈ "హేయమైన"దాన్ని గూర్చి రోమీయుల యూదుల సైన్యం సంఘర్షణ పడినట్టు జోసీఫస్ రాశాడు (*Antiquities* 18:3.1; 18:5.3; యుద్ధాలు *Wars* 6.6.1). [5]David Rechtin, "Daniel's Prophecy of the Seventy Weeks" in "Daniel, 2" Truth for Today (June 2001), 23-24. ఉల్లేఖనం ఆన్‌టిక్యూటీస్ 10.11.7 నుండి. [6]పిల్లలతో కూడ ఎక్కడికైన సమయానికి వెళ్ళాలనుకుంటె అది ఎంత సవాలుతో కూడినదో నీ అనుభవములోనుండి ఒక ఉదాహరణను చెప్పు. [7]సబ్బాతు దినాన ప్రయాణం చేయడానికి యూదుల్లోనుండి క్రైస్తవులైన అనేకుల మనస్సాక్షి ఒప్పుకోదు. [8]Josephus *Wars* 5.10.1 చూడు. [9]Neal Pryor, "నాశనకరమగు హేయవస్తువు" దానియేలు 9:27 మరియు మత్తయి 24:15–21 "దానియేలు, 2," Truth for Today (June 2001), 50. [10]"మహాశ్రమ కలుగును" అనే మాటలు తీసికొని ఏడేండ్ల శ్రమకాలాన్ని కొందరు కల్పించారు ప్రకటన 7:14 కూడా దీనికి జోడింపబడింది. ("ప్రకటన, 1," ఆంగ్ల సంచికను చూడు). మత్తయి 24లోని "మహా శ్రమ" క్రీ.శ.70లో యెరూషలేము నాశనము గూర్చినది.

[11]"ఏర్పరచబడినవారు" అనేది క్రైస్తవులను సూచిస్తుంది. [12]మెస్సీయను నిరాకరించినందుకు దేవుని శిక్ష. [13]"అన్య జనుల కాలము" అంటే రోమీయులచే యెరూషలేము త్రొక్కబడుతుందని గుర్తుంచుకో. [14]2 రాజులు 6:24–30 చూడు. [15]1,100,000 మంది ముట్టడి సమయంలో నశించిపోయారని 97,000 మంది బందీలుగా కొనిపోబడ్డారని జోసీఫస్ అన్నాడు (*Wars* 6.9.3) జోసీఫస్ అతిశయొక్తిగా చెప్పియుంటాడని యిప్పటి పండితులు భావిస్తారు. [16]Josephus *Wars* 5.11.1. [17]J. Norval Geldenhuys, "Luke," *The Bibilical Expositor*, ed. Carl F. H. Henry (Philadelphia: Holman, 1960), 3:141. [18]దేవాలయములోని బంగారమును గూర్చిన వివరములను ఈ పాఠములో చూడు. [19]David Rechtin, "Daniel's Prophecy of the Seventy Weeks" in "Daniel, 2," *Truth for Today* (June 2001): 23-24. [20]క్రీస్తు దినాల్లో యెరూషలేము యొక్క కొన్ని గోడలు మాత్రమే మిగిలియున్నాయట.

[21]ప్రజలు తప్పు దార్లు పట్టించడానికి అబద్ధ క్రైస్తవులు "గొప్ప సూచక క్రియలు మహాత్కార్యములు చేస్తారని" చెప్పే మత్తయి 24:24 చూడదగినది. [22]యెరూషలేముపై తీర్పు తీర్చుటకై క్రీస్తు రాకడ కాలమును మత్తయి 24:27 తెలుపుతుండవచ్చు; అయితే సందర్భమును బట్టి ఆయన రెండవ రాకడను గూర్చి, ఏలయనగా యేసు "ఇక్కడ" లేక "అక్కడ" ఉన్నాడు అనేదానికి వ్యతిరేకంగా ఆయన రాకడ యందు అందరు ఆయనను స్పష్టముగా తెలిసికొనియుందురు. [23]ఇది అక్షరార్థంగా నిజమైనది. రోమా పట్టుబడిన కాలంలో పాలస్తీనాలో రాబందు సంఖ్య రెండంతలయ్యింది. కొందరు ఈ పదానికి "గద్దలు" అను తర్జుమా చేయవచ్చన్నారు. రోమీయుల ప్రమాణపు గురుతు గద్ద గనుక ప్రభువు దానిని సూచించి యుండవచ్చునని అంటారు. [24]అపొక్లప్‌టిక్ భాష అంటే ఏమిటో రివ్యూ చేయి. [25]ఈలాటి పదజాలం యోవేలు 2:28–32లో ప్రయోగించబడింది. క్రొత్తనిబంధన ఆరంభానికి అది తిరిగి అపో. 2:16–21లో కోట్ చేయబడింది. [26]"ప్రకటన, 1," ట్రూత్ ఫర్ టుడే (ఫిబ్రవరి–నవంబర్) సంచికలో తాత్కాలికమైన తీర్పు Vs. రెండవ రాకడను ప్రభువు "రానైయున్నాడు" అనే అంశముపై ఉన్న చర్చను చూడు. [27]"ఆకాశమందు" సూచన అందరు చూడగలుగునట్లు దేవునినుండి కలిగే సూచన. [28]క్రీ.శ.70కి ముందే సినాప్టిక్ సువార్త రచనలు రాయబడ్డాయి. [29]ఒక వచనం యెరూషలేము నాశనమును గూర్చి లేక రెండవ రాకడను గూర్చి తెలుపుతుందా అని నిర్ణయించడానికి వ్యాఖ్యాన కర్తలకు వదిలిపెడతారు. [30]మత్తయి, మార్కుల వివరాలు "అతడు దగ్గరగా ఉన్నాడని గుర్తించు" (మత్తయి 24:33 మార్కు 13:29 నాది అన్నది నొక్కి చెప్పు) అని చెప్తాయి. అంటే ప్రభువు యెరూషలేము జడ్జిమెంట్‌లో "వస్తున్నాడని" గుర్తించు అని. "దేవుని రాజ్యము సమీపించుచున్నదని గుర్తించు" అని లూకా చెప్తుంది (లూకా 21:31 నాది అన్నది నొక్కి చెప్పు) క్రొత్త నిబంధనలో "దేవుని రాజ్యము" అన్నదానికి గల క్రొత్త పదాలు సాధారణంగా సంఘానికి స్వర్గానికి అన్వయిస్తాయి. యెరూషలేము వినాశనమయ్యే సమయానికి సంఘము నలభై ఏళ్ళుగా అస్తిత్వంలో ఉంది. కాబట్టి అది సంఘానికి సంబంధించినది కాదు. ఇంకో విషయం ఏమిటంటే ఎవరైనా "స్వర్గము" అన్న పదాన్ని వ్యాఖ్యానించాలనుకుంటే దాని తరువాత కీర్తన సమస్యను తెస్తుంది. అది అన్ని విషయాలూ జరిగితేకాని ఈ తరం వెళ్ళదు అని చెప్తుంది (లూకా 21:32). ఎంతోమంది (జెనరేషన్) తరం అన్నదానికి సాధారణమైన దాని కంటె మరొక అర్థం ఉందని చెప్పి ఈ వివాదాన్ని "పరిష్కరించాలని" చూస్తారు (ఈ పాఠంలోనూ, దీనికి ముందు పాఠంలోనూ "జెనరేషన్" అన్న పదం మీద గల వివాదాలను తిరిగి చూడండి) దీనికి గల మంచి పరిష్కారం ఏమిటంటే

"రాజ్యము" అన్న పదాన్ని దానికిగల ప్రాథమిక అర్థంతో గ్రహించడమే "మానవుని హృదయంలో దేవుని పాలన" అన్న కీర్తన ప్రవచన విస్తరణకు సంబంధించినది. అది జనులను దేవుని రాజ్యంలో పౌరులుగా చేసింది.

[31]"తరము" అనేది మత్తయిలో పదమూడు సార్లు ఉపయోగింపబడింది (1:17; 11:16; 12:39, 41, 42, 45; 16:4; 17:17; 23:36; 24:34); ఒక మనిషి జీవితకాలాన్ని సూచిస్తూ ప్రతిసారి పలికింది. [32]F. Furman Kearley, "An Exegesis of Matthew 24," *Abilene Christian University Lectures* (1980): 130. [33]స్త్రీ పురుషులు పరలోకాని లేక నరకానికి (మత్తయి 25:46) వెళ్లతారా అనే తీర్మానపు భావాన్ని మత్తయి 24:36 పరిచయం చేస్తుంది. అది యెరూషలేము నాశనం చేయబడినప్పుడు సంభవించినది. [34]"అయితే" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం de. [35]ఆ రోజు అనే పదాన్ని మత్తయి మరోచోట "జడ్జిమెంట్ దినాన్ని" సూచించడానికి ఉపయోగించాడు. [36]175వ పేజీలోని చార్టును చూడు. [37]యేసు మానవ రూపమెత్తి భూలోకానికి వచ్చినప్పుడు తన దైవత్వాన్ని వదలుకున్న సందర్భాన్ని మత్తయి 24:36 నిదర్శనంగా ఉపయోగించవచ్చు (ఫిలిప్పీ. 2:6, 7). [38]Kearley, 131-32. [39]నోవహు వరద రాబోతోందని చెప్పాడు. కాని జనులు దానిని నమ్మలేదు. అలా వాళ్ళు జీవితాన్ని మామూలుగా గడప సాగారు. బైబిలు యిప్పుడు ప్రభువు తిరిగి వస్తాడని బోధిస్తున్నా, ఎంతో మంది ఆ హెచ్చరికతో కూడిన ఆ మాటను నిర్లక్ష్యం చేసారు. అందుకనే వారు సిద్ధత లేకుండా చిక్కిపోయారు. [40]మత్తయి 24:40, 41ని ... వారు "సంతోషపారవశ్యం" ("Rapture") అని పిలిచే బోధనతో చేర్చారు. యేసు ప్రభువు తిరిగి వచ్చినప్పుడు ఎవరైతే సిద్ధంగా ఉంటారో వాళ్ళు ఆయనతోపాటు మేఘాల్లోకి "కొనిపోబడతారు" అని, ఎవరైతే సిద్ధంగా ఉండరో వారు భూమిమీద ఏడేళ్ళపాటు కఠిన శిక్షకు "Tribulation" గురికాగలరని వారు బోధిస్తారు. బైబిలు మాత్రం "ఆనంద పారవశ్యం"ను గురించి కాని దానిననుసరించి వచ్చే (కఠిన శిక్ష) Tribulation ను గరించి కాని ఏమీ చెప్పదు. ట్రూత్ ఫర్ టుడే (ఫిబ్రవరి 99): 15–17లో "ప్రకటన 1," అనే దాని బోధనలను గురించిన సంక్షిప్త వివరం కోసం చూడు.

[41]ఇది స్పష్టంగా తెలుపుతుంది. [42] ప్రభువు తిరిగి వచ్చిన సమయ నిర్ణయాన్ని చేయ గోరేవారు మత్తయి 24:44ను మనసార గ్రహించాలి. వాళ్ళు సమయం చేసే సూచనలను చూసి ఆయన రాక దగ్గరలో ఉందని చెప్పగలరు. కాని ఆయన "మీరు అతడు రాడు అనుకున్న సమయంలో" (నేను అన్నది నొక్కి చెప్పాలి) అతడు వస్తాడని చెప్పాడు స్టాఫోర్డ్ నార్త్ రెండవ రాకను గురించి మాట్లాడుతూ "అది రాత్రి వేళ దొంగ రాకడ" వలె ఉంటుందని చెప్పాడు. ఆయన మాటలను సభలో ఉన్నవారు అనేక సార్లు గట్టిగా తిరిగి తిరిగి పలికారు. [43]దీనిని సామాన్యంగా విశ్వాసంగల సేవకుడు, దుష్టుడైన సేవకుడు అన్న ఉపమానంగా పేర్కొంటారు. [44]మనం "ఒంటరిగా వదిలే నిమిషాన్ని" గురించి సమయం ప్రదేశాలతో కూడిన బోధనల మీద ఉన్న వివాదాలను యేసు స్వయంగా మనలను హెచ్చరించిన విషయాధారంగా గ్రహించవచ్చునని "రాబర్ట్సన్" రాసాడు (A. T. Robertson, *A Harmony of the Gospels for Students of the Life of Christ* [New York: Harper & Row, 1950], 173).

## చార్టు 2: మత్తయి 24 సంక్షిప్త వర్ణన

| శిష్యుల రెండు రకాలైన ప్రశ్నలు<br>3 వ. | యెరూషలేము నాశనంపై ప్రభువు నొక్కి చెప్పింది<br>4–35 వచనాలు | | | | | రెండవ రాకడపై నొక్కి చెప్పింది<br>36–51వచనాలు |
|---|---|---|---|---|---|---|
| "ఇవి ఎప్పుడు జరుగును?" | 4–14 వచనాల సూచనలు కానివి | 15–20 వచనాలు చెప్పబడిన చూచన (లూకా 21:20) | 21–28 వచనాలు యెరూషలేము నాశనపు వర్ణన యివ్వ బడింది | 29–31 వెంటనే జరుగు సంభవాలు | 32–35 వచ. 34 వచనం ఎప్పుడో చెప్పుతుంది "ఈ తరములో | |
| నీ రాకడకు యుగ సమాప్తికిని సూచనలేవి? | | | | | | 36–51 "ఏ సూచన యివ్వ బడదు" |